ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అంతరిక్ష రంగంలోనే కాకుండా దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధిలో సైతం ముఖ్య భూమిక పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పోలాండ్ పర్యటన ముగించుకుని ఈరోజు ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్నారు.
3. RCS-UDAN కింద సముద్ర విమానాలు నడిపేందుకు సంబంధించిన మార్గ దర్శకాలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విడుదల చేశారు.
4. త్వరలో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ పై పోటీ చేసేందుకు ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ లాంఛనంగా అంగీకరించారు.
5. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనస్సులోని ఆలోచనలను దేశ , విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈనెల 25 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

**DAY NATIONAL SPACE DAY**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అంతరిక్ష రంగంలోనే కాకుండా దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధిలో సైతం ముఖ్య భూమిక పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవంలో ప్రసంగిస్తూ... అంతరిక్ష పరిశోధన మానవుల సామర్థ్యాన్ని పెంచి ఊహలను వాస్తవంలో చూపిందని, విశ్వ

రహస్యాలను ఆవిష్కరించిందని రాష్ట్రపతి వివరించారు. కేంద్ర అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... అంతరిక్ష రంగంలో గత కాలపు శృంఖలాలను నరేంద్రమోదీ ప్రభుత్వం తెంచివేసిందని తెలిపారు. స్వయం కల్పిత రహస్య పరిస్థితుల్లో పనిచేసిన అంతరిక్ష రంగానికి విముక్తి కల్పించిందని పేర్కొన్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ... ఈసారి దేశం అన్ని మూలల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా ఇస్రో రోబొటిక్ ఛాలెంజ్, భారతీయ అంతరిక్ష హ్యాకథాన్ విజేతలకు బహుమతులు అందజేశారు.

**NSD**

## PM - UKRAINE

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పోలాండ్ పర్యటన ముగించుకుని ఈరోజు ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తో మోదీ సమావేశం కానున్నారు. ఆహ్వానంపై మోదీ ఆ దేశంలో పర్యటిస్తున్నారు. ద్వైపాక్షిక సహకారాన్ని పటిష్టపరచడం, ఉక్రెయిన్ లో యుద్ధాన్ని నివారించి శాంతి నెలకొల్పే అవకాశాలపై మోదీ జెలెన్స్కీతో చర్చించనున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో త్వరగా శాంతి, సుస్థిరతలు నెలకొనాలని ఆ దేశ మిత్రునిగా, భాగస్వామిగా కోరుకుంటున్నట్లు మోదీ వివరించారు. 1992లో ఉక్రెయిన్, భారత్ ల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమైన తర్వాత భారత ప్రధానమంత్రి ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. మోదీ, జెలెన్స్కీ ల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలు, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, విద్యా, ఆరోగ్యం, ఔషధ రంగం, రక్షణ, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు, మొదలైన అంశాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునే విషయంలో చర్చలు జరగనున్నాయి.

NSD

## RAJNATH-US VISIT

భారత్, అమెరికా దేశాలు సహజమైన మిత్ర దేశాలని , పటిష్ట భాగస్వాములుగా ముందుకు సాగుతాయని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. అమెరికాలో అధికార పర్యటన తొలి రోజున రక్షణ మంత్రి వాషింగ్టన్ లో ప్రవాస భారతీయుల సమావేశంలో మాట్లాడారు.

అమెరికాలోని భారతీయులు ఆ దేశంలో ప్రగతిపథంలో కొనసాగుతునే తమ మూలాలను మరవకుండా మాతృ సంస్కృతిని పరిరక్షించుకోవడం సంతోషదాయకమని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. రక్షణ మంత్రి పర్యటనలో భాగంగా పలు ఒప్పందాలపై సంతకాలు చేయనున్నారు.

NSD

**RAMMOHAN NAIDU-UDAN**

RCS-UDAN కింద సముద్ర విమానాలు నడిపేందుకు సంబంధించిన

మార్గ దర్శకాలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విడుదల చేశారు. ఆ విమానాల భద్రతకు, రక్షణకు మార్గ దర్శకాల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు విమానాలు నడిపే వారి నుంచి నియంత్రణ వ్యవస్థల వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను స్పష్టీకరించారు. ఈ సందర్భంగా కొత్త ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... దేశంలోని మారుమూల ప్రాంతాలకు సముద్ర విమానాల అనుసంధానం, అందరికి ఈ ప్రయాణం సులభంగా అందుబాటులోకి తేవడం ఈ మార్గదర్శకాల లక్ష్యమని ప్రకటించారు.

NSD

**REV. VICE PREZ-GUJARAT VISIT**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ఈరోజు గుజరాత్‌లోని అహ్మదాబాద్ , గాంధీనగర్‌లను సందర్శిస్తారు. పర్యటన సందర్భంగా , గాంధీనగర్‌లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీలో విద్యార్థులు , అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తర్వాత అహ్మదాబాద్‌లోని గుజరాత్ యూనివర్సిటీలో జరిగే ధర్మ ధమ్మ అంతర్జాతీయ సదస్సుకు ధంఖర్ హాజరవుతారు. ఈ కార్యక్రమం లో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ , ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, తదితరులు హాజరవుతారు.

NSD

**VAISHNAW-WAVES**

ప్రపంచ దృశ్య, శ్రవణ, వినోద శిఖరాగ్ర సదస్సు వేవ్స్ నేపథ్యంలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్ వన్ ను కొత్త ఢిల్లీలో నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత ఆర్థిక వ్యవస్థ పరిణామాన్ని, సాంకేతిక

ఆవిష్కరణల ప్రభావాన్ని ప్రతిబింబించే విధంగా ఇటువంటి 25 కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. పత్రికలు, ప్రసార మాధ్యమాలు, వినోద పరిశ్రమ ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి గణనీయమైన దోహదం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొట్టమొదటి నేషనల్ క్రియేటర్ అవార్డులు ప్రదానం చేసిన సందర్భంగా క్రియేటర్ ఎకానమిని ప్రస్తావించారని కేంద్ర మంత్రి చెప్పారు. సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

NSD

**KAMLA HARRIS NOMINATION**

త్వరలో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ పై పోటీ చేసేందుకు ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ లాంఛనంగా అంగీకరించారు. నాలుగు రోజులుగా షికాగో లో పర్యటిస్తున్న ఆమె చివరి రోజున అక్కడి యునైటెడ్ సెంటర్ లో ప్రసంగిస్తూ... ఈ సంగతి ధృవీకరించారు. అధ్యక్షురాలిగా అమెరికన్ల సమైక్యతకు కృషి చేస్తానని, వారి భవిష్యత్తు కోసం పోరాడుతానని ఆమె తన ప్రసంగంలో హామీ ఇచ్చారు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో భారతీయ మూలాలున్న కమలా హారిస్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఆమె గెలుపొందితే అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్ర సృష్టిస్తారు.

NSD

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనస్సులోని ఆలోచనలను దేశ , విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈనెల 25 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది 113వ సంచిక. నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తర్వాత మూడోసారి వరుసగా మన్ కీ బాత్ లో ప్రసంగించనున్నారు. ఆకాశవాణి, దూరదర్శన్ అన్ని కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమం ప్రసారమవుతుంది. ఏఐఆర్ న్యూస్ వెబ్ సైట్ లోను, న్యూ ఆన్ ఏఐఆర్ మొబైల్ యాప్ లోను మన్ కీ బాత్ ను వినవచ్చు. ఏఐఆర్ న్యూస్ యూట్యూబ్ ఛానెళ్లలో, డిడి న్యూస్, పిఎంవో, సమాచార, ప్రసార

శాఖ యూట్యూబ్ ఛానెళ్లలోను మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారం జరుగుతుంది. ప్రధానమంత్రి హిందీ ప్రసంగం కాగానే తెలుగు అనువాదం వింటారు.

NSD

**US - COVID-19 VACCINE**

మెరుగుపరిచిన మెసెంజర్ ఆర్ ఎన్ ఏ కోవిడ్ – 19 వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి యునైటెడ్ స్టేట్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న పలు వేరియంట్ల నుంచి ఈ వ్యాక్సిన్ మేలైన రక్షణ కల్పిస్తుందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ కామిర్నటి, స్పైక్ వాక్స్ ల సమ్మేళమని FDA ఇటీవల విడుదల చేసిన ప్రకటలో తెలిపింది. 12 ఏళ్ళు ఆ పై వయస్సుల వారికి ఈ రెండు వ్యాక్సిన్ లు వేయవచ్చు.

NSD

**SC-KEJRIWAL**

ఢిల్లీ మద్య విధాన ఆరోపణలపై సిబిఐ తనను అరెస్ట్ చేయడాన్ని సవాలు చేస్తూ తనకు ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన కేసు విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో ప్రమాణ పత్రాన్ని దాఖలు చేయడానికి వ్యవధి కావాలని సిబిఐ కోరడంతో సెప్టెంబర్ 5 కు కేసు విచారణను వాయిదా వేసింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భూయాన్ కేసు విచారించారు.

NSD

**FIRST WOMEN TEST**

భారత్, ఇంగ్లాండ్ మహిళల మొట్ట మొదటి టెస్ట్ మ్యాచ్ 2026 లో లార్డ్స్ క్రికెట్ మైదానంలో జరుగుతుందని ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ ప్రకటించింది. భారత్, ఇంగ్లాండ్ మహిళా క్రికెట్ జట్ల మధ్య 2026 లో టెస్ట్ మ్యాచ్ జరగనుందని తెలపడానికి ఎంతో సంతోషంగా ఉందని ఈసిబి ముఖ్య కార్య నిర్వహణ అధికారి రిచర్డ్ గుల్డ్ తెలిపారు. ఈసిబి వెబ్ సైట్ లో ఆయన విడుదల చేసిన ప్రకటనను పొందుపరిచారు. భారత మహిళా క్రికెట్ జట్టు వచ్చే సంవత్సరం మధ్యలో ఇంగ్లాండ్ లో పర్యటించి ఐదు టి-20 లు, మూడు ODI లు ఆడనుంది.

NSD

**PKM DP-I 23.08.2024**

**DAY NATIONAL SPACE DAY**

President Droupadi Murmu has said that Indian Space Research Organisation ISRO has made important contributions not only to the space sector but also to the socio-economic development of the country. She said this while addressing maiden National Space Day programme in New Delhi today. The President said, space exploration has increased the capabilities of human beings, transformed the imagination into reality and revealed the secrets of the universe. Minister of State for Space, Dr Jitendra Singh said, Narendra Modi government has broken the shackles of the past to liberate the Space Sector. He said, for nearly 70 years, the Space sector was working behind a veil of self-imposed secrecy which deprived the sector of resources and knowledge. ISRO chairman S Somanath said that this year the National Space Day is being celebrated all across the length and breadth of this country with the participation of departments, ministries, educational institutions, science organisations, NGOs, general public. He said, there is a lot of enthusiasm among people on National Space Day. On the occasion, President Murmu presented prizes to the winners of ISRO's Robotics challenge and Bharatiya Antariksh Hackathon.

**<><>ANUPAM/1158**

**PKM DP-I 22.08.2024**

**PM-UKRAINE**

Prime Minister Narendra Modi reached Kyiv Ukraine today after completing his visit to Poland. He Modi will meet Ukraine President Volodymyr Zelenskyy. In his departure statement, Mr Modi said that he is looking forward to the opportunity to build upon earlier conversations with President Zelenskyy on strengthening bilateral cooperation and share perspectives on a peaceful resolution of the ongoing Ukraine conflict. He said, India hopes for an early return of peace and stability in the region. This is the first visit by an Indian Prime Minister to Ukraine after the diplomatic relations between the two countries begun in 1992. Mr Modi and Mr Zelenskyy will hold discussions on the entire gamut of bilateral relations, ranging from economic and business linkages, agriculture, infrastructure, health and education, pharmaceuticals, defense, culture, and people-to-people ties. This visit is taking place against the backdrop of the ongoing conflict in Ukraine, which will also form part of the discussions.

India has consistently advocated for diplomacy and dialogue to reach a negotiated settlement. Mr Modi’s landmark visit to Ukraine will help further consolidation and expansion of bilateral ties.

**<><><Bhupendra/Anupam/Anand/1148**

**PKM DP-II 23.08.2024**

**KAMLA HARRIS NOMINATION**

United States Vice President Kamala Harris has formally accepted the Democratic Party's 2024 presidential nomination to fight against her Republican rival Donald Trump. Ms Harris confirmed this while addressing the gathering at Chicago's United Center on the last day of the four-day Democratic National Convention. During her speech, Ms Harris pledged to be the president who unites Americans and fight for America's future. Indian origin, Ms Harris became the Democratic candidate after US President Joe Biden quit the race for the White House. If successful, Ms Harris will become the first woman US president.

**<><><>MANIK/IANS/1005**

**SHUKLA MP-I 23.08.2024**

**PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM on Sunday. It will be the 113th episode of the monthly radio programme. It will also be the third episode after Mr Modi assumed charge of the Prime Minister for the third consecutive time. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**ANUPAM/0702**

**PKM DP-I 23.08.2024**

**RAJNATH-US VISIT**

Defence Minister Rajnath Singh said that India and US are natural allies and are destined to be strong partners. The Minister addressed the Indian diaspora in Washington on the first day of his official visit to the US. Mr.

Singh had a lively interaction with the Indian community at Washington DC. He said, it is heartwarming to see how the Indian community continues to cherish and uphold their cultural values and maintain their connection to their roots.

During the Defence Minister's visit to Washington, India and US signed the Security of Supplies Arrangement document (SOSA), and Memorandum of Agreement regarding the Assignment of Liaison Officers. With the signing of SOSA, India and the US agree to provide priority support for goods and services that promote national defence. The Arrangement will enable both countries to acquire the industrial resources they need from one another to resolve unanticipated supply chain disruptions to meet national security needs. SOSA is an important mechanism to strengthen interoperability with US defence trade partners. India is the eighteenth SOSA partner of the US. Other SOSA partners include Australia, Canada, Denmark, Estonia, Finland, Israel, Italy, Japan, Latvia, Lithuania, the Netherlands, Norway, Republic of Korea, Singapore, Spain, Sweden, and the United Kingdom. Defence Minister Rajnath Singh arrived in Washington yesterday evening on a four-day visit to the United States at the invitation of the US Secretary of Defence Lloyd Austin. During the visit, Mr Singh will hold a bilateral meeting with his US counterpart and also meet the US National Security Advisor Jake Sullivan. The Defence Minister will also chair a high-level round table meeting with the US defence industry on the ongoing and future defence collaborations.

<><><> **Bhupendra/1107**

**SHUKLA MP-I 23.08.2024**

**VAISHNAW-WAVES**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw launched 'Create in India Challenge-Season One' in New Delhi in the run-up to the World Audio Visual and Entertainment Summit. Speaking on the occasion, Mr Vaishnaw said that reflecting the evolution of Indian economy and the impact of technological advancements, 25 challenges have been launched. He said, the Media and Entertainment industry has also evolved, significantly boosting the creator economy. The Minister said, this creator economy was recognized by Prime Minister Narendra Modi who presented the first National Creator Awards. He said, the World Audio Visual and Entertainment Summit WAVES is set to take place for the first time and the Ministry has received a lot of positive feedback. Mr Vaishnaw said, considering this, Ministry is planning to organize it on a large scale. He said, in the near future, WAVES is poised to become a significant event,

with these 25 challenges playing a crucial role in it. The Minister said, Government of India encourages the new creators economy as it can generate employment. Speaking at the occasion Information and Broadcasting Secretary Sanjay Jaju mentioned that this initiative is a significant milestone in the ongoing mission to nurture and elevate India's creative ecosystem. He said, it aligns seamlessly with the Prime Minister's visionary call of 'Design in India, Design for the World' as articulated during the 78th Independence Day address.

**CB/ANUPAM/**0654

**SHUKLA MP-II 23.08.2024**

**FIRST WOMEN TEST**

The England and Wales Cricket Board (ECB) has confirmed that the first ever women's Test match will be played between India and England in 2026 at the iconic Lord's Cricket Ground. In a statement on their website yesterday, the ECB's Chief Executive Officer Richard Gould said that he is delighted to confirm that India Women will return in 2026 to take on England Women in the first-ever women's Test match at Lord's. Mr Gould said that it will be a truly special occasion, and one of real significance. Meanwhile, the Indian Women's Team will also be on England tour in mid of next year to play 5 T20Is and 3 ODIs.

**CHIRAG/NET/0647**

**PKM DP-I 23.08.2024**

**SC-KEJRIWAL**

The Supreme Court today adjourned the hearing of Delhi Chief Minister Arvind Kejriwal's pleas challenging his arrest and seeking bail in the case registered by the CBI over the alleged Delhi Liquor Policy scam. The hearing has been adjourned to September 5 after the CBI sought time to file a counter-affidavit in the matter. A bench of Justices Surya Kant and Ujjal Bhuyan were hearing the matter. Earlier, a Delhi court on Tuesday extended the period of Mr. Kejriwal's judicial custody till August 27 in a corruption case lodged by the CBI in connection with the alleged excise scam. The Aam Aadmi Party chief was formally arrested by CBI on June 26, 2024, while he was in custody of the Enforcement Directorate in the money laundering case arising out of the alleged liquor policy scam. On 12th of July, the Supreme Court granted Mr. Kejriwal interim bail in the money laundering case, while referring his petition challenging ED arrest to a larger bench. However, he continued to remain in judicial custody due to his arrest by the CBI. **<><><>MANIK/MAYUR/NET/1154 HRS**